కూడిక గోపురమును పూర్తి చేయండి.





తీసివేత గోపురమును పూర్తి చేయండి.





అభ్యసన ప్రయాణం

క్రింది వాటికి జవాబులిమ్ము.

1. తీసివేసి, మిగిలిన పూసల సంఖ్యను కనుగొనండి.



ప	ఒ
–	

2. మిగిలిన మొత్తాన్ని కనుగొనండి.

పొదుపు చేసిన మొత్తం	ఖర్చు చేసిన మొత్తం	మిగిలిన మొత్తం
		ప ఒ –

3. తీసివేయండి. 87 – 41 = ?

ప	ఒ
–	

4. విడువబడిన సంఖ్యలను రాయండి.

40 + 30 = ____

30 + ____ = 70

70 - 40 = ____

____ - 30 = 40

5. ఒక దుకాణంలో 58  ఉన్నది. అందులో 34  అమ్మినచో, మిగిలిన  ఎన్ని?

ప	ఒ
–	

నేను నేర్చుకున్నవి

సంఖ్యలను తీసివేయుట



ప	ఒ
3	7
1	2



కథ సమస్యలకు జవాబు కనుగొనుట





నేనే చేస్తాను

క్రింది ప్రశ్నలకు జవాబులివ్వుము.

1. i) పూసలను లెక్కించి, సంఖ్యను రాసి వాటి మొత్తాన్ని కనుగొనండి.



	ప	ఒ
+		

ii) కూడుము.

	ప	ఒ
	2	4
+	3	2

2. ఒక గ్రంథాలయంలో 74  ఉన్నవి. ఇంకా 25  కొనిన, మొత్తం ఎన్ని  ఉన్నాయి?

	ప	ఒ
+		

3. i) తీసివేసి, మిగిలిన పూసలను కనుగొనండి.



	ప	ఒ
	6	6
-	2	4

ii) తీసివేయండి.

	ప	ఒ
	9	8
-	7	1

4. ఒక అంగడిలో 68  ఉన్నవి. అందులో 32  అమ్మిన, మిగిలిన  ఎన్ని?

	ప	ఒ
-		

5. విడువబడిన సంఖ్యలను రాసి, కూడిక మరియు తీసివేత ప్రతిపాదనలను పూర్తి చేయండి.

20 50 30

20 + 30 = ____

30 + ____ = 50

50 - 30 = ____

____ - 20 = 30

నేనే చెప్తాను

6. సరికాని దానిని గుర్తించి చెప్పండి.

i)  61 + 3 = 94

ii)  54 + 23 = 77

7. సరికాని దానిని గుర్తించి చెప్పండి.

i)  57 – 42 = 15

ii)  94 – 41 = 35

కార్యాచరణ

8. నీ తోటి విద్యార్థులకు వారికి ఇష్టమైన పండ్లను గురించి అడిగి, క్రింది వాటిని పూర్తి చేయండి.

పండ్ల పేర్లు					
విద్యార్థుల సంఖ్య					

i) ఏ పండును ఎక్కువ మంది విద్యార్థులు ఇష్టపడతారు? _____

ii) ఏ పండును తక్కువ మంది విద్యార్థులు ఇష్టపడతారు? _____

iii) _____ ఇష్టపడే విద్యార్థుల సంఖ్య కంటే _____ ఇష్టపడే విద్యార్థుల సంఖ్య తక్కువ.

iv) _____ ఇష్టపడే విద్యార్థుల సంఖ్య కంటే _____ ఇష్టపడే విద్యార్థుల సంఖ్య ఎక్కువ.

v) ఏ పండును సమాన సంఖ్యలో విద్యార్థులు ఇష్టపడతారు? _____

9. ఇవ్వబడిన కొలమానంతో క్రింది వస్తువుల పొడవును కొలిచి పట్టికను పూరింపుము.

కొలమానము				
	నీ కొలత	నీ సోదరుడు / సోదరి కొలత	నీ కొలత	నీ సోదరుడు / సోదరి కొలత
				
				

అభ్యసన ప్రయాణం


1 నుండి 99 వరకు గల సంఖ్యల తీసివేత
1 నుండి 99 వరకు గల సంఖ్యల కూడిక
1 నుండి 99 వరకు గల సంఖ్యలను పోల్చుట
1 నుండి 99 వరకు గల సంఖ్యలను చదువుట మరియు వ్రాయుట
ముఖాలు, అంచులు మరియు శీర్షాలు ఆధారంగా వస్తువులను వర్గీకరించుట



రెండవ తరగతి
STANDARD TWO

ప్రథమాంతరము
TERM – I

పరిసర విజ్ఞానము

ENVIRONMENTAL SCIENCE

ముందుమాట

తమిళనాడు రాష్ట్ర విద్యా విధానం (TNSEP) **2025** ఆధారంగా ఈ పర్యావరణ అధ్యయన పాఠ్య పుస్తకం రూపొందించబడింది. ఈ పాఠ్య పుస్తకం పిల్లలకేంద్రంగా అనుభవ పూర్వక మరియు అన్వేషణాత్మక అభ్యాసంపై దృష్టి సారించి రూపొందించబడింది

శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే ముఖ్యమైన కార్యకలాపాలు



పరిశీలిద్దాం చర్చిద్దాం

చిత్రాలు మరియు నిజ జీవిత పరిస్థితుల గురించి చర్చించడం ద్వారా పరిశీలన, ప్రశ్నలు అడగడం, పోల్చడం మరియు వ్యక్తీకరణ నైపుణ్యాలను పెంపొందించడం.



చేసి అభ్యసిద్దాం

సాధారణ పద్ధతుల ద్వారా అన్వేషణ, సృజనాత్మకత, జ్ఞానం మరియు నమోదు చేసే నైపుణ్యాలను మెరుగుపరచడం.



చేసి పరిశీలిద్దాం

చిన్న చిన్న ప్రయోగాల ద్వారా ఊహించడం పరిశీలించడం కారణాలను తెలుసుకోవడం మరియు ముగింపుకు రావడం వంటి నైపుణ్యాలను ప్రోత్సహించడం.



కృత్య సమయం

ఆటలు మరియు ఇతర కార్యకలాపాల ద్వారా అన్వేషించడం సహకారం మరియు వ్యక్తీకరణ నైపుణ్యాలను పెంపొందించడం.

ప్రథమాంతరంలో పాఠ్యపుస్తకంలోని రెండు అధ్యాయాలలో ప్రగతిశీల అభ్యాస విధానం (progressive learning) అనుసరించబడింది

1.నా గురించి...



- కుటుంబం, పాఠశాల, రోజువారి అలవాట్లు మరియు ఇల్లు పాఠశాలలో సహాయం చేయడం గురించి నేర్చుకోవడం.
  శరీర భాగాలను పేర్లతో గుర్తించడం, వాటి ఉపయోగాలు మరియు భద్రతను అర్థం చేసుకోవడం.
- స్వయం సమృద్ధి మరియు ఆరోగ్యకరమైన అలవాట్లను అనుసరించడం.

2.నా చుట్టూ ...



- సూర్యరశ్మి, గాలి మరియు నీరు ప్రకృతి ప్రసాదించే వరాలని, వాటి ఉపయోగాలు పగలు రాత్రి మార్పు మరియు నీటిని ఆదా చేయడంలోని ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం.
  మన చుట్టూ ఉన్న జంతువులు, వాటి ఆవాసం ఆహారం కదలికలు మరియు వాటిని సంరక్షించడం గురించి తెలుసుకోవడం.

పాఠ్యపుస్తకం యొక్క ప్రత్యేక అంశాలు

రోజువారి జీవితంతో అనుసంధానం

- పరిసరాలను గురించి నేర్చుకోవడం.
- అభ్యాస అనుభవాలను రోజువారీ జీవితంతో జోడించడం.
- సామాజిక మరియు పర్యావరణ అవగాహనను పెంపొందించడం.

21 వశతాబ్దపు నైపుణ్యాలు

సృజనాత్మకత, పరిశీలన, భావ ప్రకటన మరియు సమస్య పరిష్కారం వంటి నైపుణ్యాలకు ప్రాముఖ్యత ఇవ్వడం.

సమగ్ర వికాసం

జీవన నైపుణ్యాలు, సామాజిక నైపుణ్యాలు మరియు మానసిక వికాసానికి తోడ్పడటం.
కృత్యాల ద్వారా శారీరక మరియు కండరాల అభివృద్ధిని ప్రోత్సహించడం

అభ్యాస సహాయకాలు

- సరళమైన మరియు వయసుకు తగిన భాష
- సమగ్ర అభ్యాస పుస్తకం
- సాంకేతిక (అఖ్)పనరులు.

మూల్యాంకనము మరియు అభ్యసన అభివృద్ధికి తోడ్పడునవి



అభ్యసన ప్రయాణం

సరళ పరిశీలన మరియు కృత్య ఆధారిత ప్రశ్నలు ద్వారా విద్యార్థుల అవగాహనను మూల్యాంకనం చేసి, అభ్యసన అభివృద్ధిని మరియు ప్రత్యేక శ్రద్ధ అవసరమైన భాగములను కనుగొనుటకు సహాయపడుచున్నది.



నేను నేర్చినవి

విద్యార్థులు నేర్చుకొనిన ముఖ్య అంశములను జ్ఞప్తికి తెచ్చుకొనుటకు, ఆలోచించుటకు సహాయపడుచున్నది. అంతేగాక అభ్యసించిన దానిని పునఃశ్చరణ చేయుటకు సహాయపడుచున్నది.



నేనే చేస్తాను

సరళ శైలి అక్షర కృత్యములు, కార్య ప్రణాళికలు మరియు రోజువారి జీవన కృత్యాల ద్వారా నేర్చుకున్న దానిని ఉపయోగించే అవకాశాలను ఇచ్చి, స్వీయ నమ్మకం మరియు స్వీయ అభ్యసనను పెంపొందించుచున్నది.

ఈ పాఠ్యపుస్తకం విజ్ఞాన శాస్త్రాన్ని దైనందిన జీవితంతో అనుసంధానిస్తూ ఆనందంగా మరియు అర్థవంతంగా నేర్చుకోవడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది .అలాగే పిల్లలలో నైతిక విలువలు మరియు నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా వారి సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడుతుంది. ఇది పిల్లలను ఆసక్తి గల అభ్యాసకులుగా మరియు బాధ్యతాయుతమైన సమాజ సభ్యులుగా తీర్చిదిద్దడానికి సహాయపడుతుంది.

విషయసూచిక

అధ్యాయం - 1 నా గురించి



నా కుటుంబము మరియు స్నేహితులు 80

ఇంద్రియాలు మరియు రక్షణ 88

అధ్యాయం - 2 నా చుట్టూ



ప్రకృతి అద్భుతాలు 103

మన చుట్టూ ఉన్న జంతువులు 117

e-book

i-book

1 నా గురించి

నా కుటుంబం మరియు స్నేహితులు



పరిశీలించి చర్చిద్దాం

మీనా కుటుంబం

మా నాన్నగారు పొద్దున్నే చేపలు పట్టడానికి వెళ్తారు.



మా అమ్మ చేపలు అమ్ముతుంది.



నాకు ఇసుకలో ఆడుకోవడం ఇష్టం.



రాత్రిపూట మేమందరం కలిసి తింటాం.

గీయండి



పరిశీలించి చర్చిద్దాం

మా అమ్మకు చిన్న దుకాణం ఉన్నది.



ఆమె వాటిని మా దుకాణంలో అమర్చి అమ్ముతుంది.

ఆమె వస్తువులను మొత్తం వ్యాపార సంతలో కొంటుంది.





దుకాణంలో మా అమ్మతో ఉండడం అంటే నాకు చాలా ఇష్టం. అందుకే నాకు మా అమ్మ అంటే ఎంతో ఇష్టం.

రోజువారి జీవితంలో వివిధ కుటుంబాలు విభిన్నంగా ఉంటాయి.

⭐ మీ కుటుంబంలో రోజువారి దినచర్య ఏమిటి? చర్చించండి.

గీయండి



వృద్ధులకు మనం ఎలా సహాయం చేయగలం? చర్చించండి.

చేసి నేర్చుకొందాం

1. కవి తన అవ్వ తాతలకు ఏ విధంగా సహాయపడుతుంది? బొమ్మ గీసి వ్రాయండి.


గొడుగు


కుర్చీ


కూరగాయలు


నీరు









2. నమూనాను పూర్తి చేయండి.



కృత్య సమయం

మీకు మీ సహ విద్యార్థులు తెలుసా?

1. నాకు గుర్తుంది!



2. జట్టుగా ఏర్పడి చర్చించండి.



- పిల్లలందరూ తమ పేర్లను చెప్పేవరకు ఆటను కొనసాగించండి.
- పిల్లలు జతలుగా తమకు ఇష్టమైన ఆట, ఆహారం, రంగు గురించి మాట్లాడుకొని ఆ తరువాత తరగతిలోని అందరితో చర్చిస్తారు.

పాఠశాల ఒక ప్రదేశం.....



మేము కలిసి నేర్చుకొంటాం



మేము ఒకరికొకరు సహాయము చేస్తాము



మేము ఒకరితో ఒకరు విషయాలను చర్చించుకొంటాము



మేము స్నేహితులతో కలిసి తింటాము



మేము కలిసి ఆడుతాము

చేసి నేర్చుకొందాం

1. మనం కలిసి ఆడుకుందాం.



A4 కాగితంపై 4x4 పెట్టెలను గీయండి.



దానిని 16 భాగాలుగా కత్తిరించండి.



8 వేరు వేరు చిత్రాలను గీయండి. ప్రతి చిత్రాన్ని 2 భాగాలతో గీయండి.



16 భాగాలను బోర్లా పెట్టండి.



ఏవైనా రెండు భాగాలను తిప్పండి. అవి సరిపోలితే దానిని పక్కన పెట్టండి.



అవి సరిపోకపోతే వాటిని మరలా బోర్లా పెట్టండి.

అన్ని భాగాలు జత అయ్యేవరకు కొనసాగించండి.

2. స్నేహితులకు వారికి ఇష్టమైన పండు, కూరగాయలు, రంగు మరియు ఆట గురించి మాట్లాడ మని చెప్పండి. వారు చెప్పిన దానిని వ్రాయండి.

స్నేహితుని పేరు	పండు	కూరగాయలు	రంగు	ఆట

3. కాగితంతో ఒక పువ్వు తయారుచేసి మీ స్నేహితునికి ఇవ్వండి.



పై కార్యకలాపాలు చేయడానికి పిల్లలకు సహాయం చేయండి.

పరిశీలించి చర్చిద్దాం

ఈ పరిస్థితులలో నితీష్ ఎలా అనుభూతి చెందుతాడు?గీయండి.

సంతోషం విచారం భయం కోపం

















చేసి నేర్చుకొందాం

1. మీరు ఎక్కడ కూర్చున్నారు ?



అ. ప్రియాకు ఎడమవైపున ఎవరు కూర్చున్నారు? వినయ్

ఆ. వినయ్‌కు రెండవ వరుసలో కూర్చున్నది ఎవరు? _____.

ఇ. సరిగ్గా మీనా వెనుక కూర్చున్నది ఎవరు? _____.

ఈ. తారాకు ఇరువైపులా ఎవరు కూర్చున్నారు ? _____.

ఉ. రెండవ వరుసలో కూర్చున్నది ఎవరు?_____.

ఊ. నా పేరు 'ప' అక్షరముతో మొదలవుతుంది. నేను ఎవరు?_____.

2. మీ తరగతి గదిని అలంకరించండి.





పై కార్యకలాపాలు చేయడానికి పిల్లలకు సహాయం చేయండి

అభ్యసన ప్రయాణం

1. చిత్రాన్ని చూడండి. మీరు ఏమి చేస్తారు ?



- ☐ నేను చూస్తూ ఉంటాను.
- ☐ నేను అక్కడినుండి వెళ్ళిపోతాను.
- ☐ నేను అమ్మమ్మకు సహాయం చేస్తాను.

2. నా స్నేహితుని పేరు _____.



అతను / ఆమెకు ఇష్టమైనవి

ఆహారం _____

ఆట _____

రంగు _____

పండు _____

3. మీ స్నేహితులు మీతో కొన్ని వస్తువులను పంచుకొన్నప్పుడు మీకు ఎలా అనిపిస్తుంది? (✓) చేయండి.



☐ ☐ ☐ ☐

నేను నేర్చినవి

- నేను నా కుటుంబ దినచర్యల గురించి మాట్లాడగలను.
- వృద్ధులకు అవసరమైనప్పుడు సహాయం చేస్తాను.
- నేను నా సహ విద్యార్థులతో మంచి సంబంధాలను ఏర్పరచుకొంటాను.
- నేను స్నేహితులతో పంచుకొంటాను మరియు వారికి సహాయం చేస్తాను.

ఇంద్రియాలు మరియు రక్షణ

ఇంద్రియాలు

పరిశీలించి చర్చిద్దాం

ఇంద్రియాలు అంటే ఏమిటి? అవి మనకు ఎలా సహాయపడతాయి?



మన 5 ఇంద్రియాలు మన చుట్టూ ఉన్న వస్తువులను చూడడానికి, వినడానికి, వాసనను గ్రహించడానికి, రుచి చూడడానికి మరియు తాకడానికి మనకు వీలు కల్పిస్తాయి.

చేసి నేర్చుకొందాం

1. మీకు ఏ రంగు లభిస్తుంది?



- చూపిన విధంగా ఒక రంగుపై మరొక రంగును వేయండి.
- వచ్చిన రంగు పేరు వ్రాయండి.



ఆకుపచ్చ.....

.....

.....

మన చుట్టూ ఉన్న వస్తువులు – రంగులు ఆకారాలు వంటి వాటిని చూడడానికి మన కళ్ళు మనకు సహాయపడతాయి.

ఆకాశం ఎల్లప్పుడూ నీలంగా కనిపిస్తుందా?

2. సాయంకాలపు ఆకాశాన్ని గీసి రంగులు వేయండి.



పరిశీలించి చర్చిద్దాం

రుచులు ఆరు. అవి....













మన నాలుక ఆహారం యొక్క రుచిని ఆస్వాదించడానికి సహాయపడుతుంది.

వివిధ ఆహార పదార్థాలు మరియు వాటి రుచులు గురించి చర్చించేలా పిల్లలను ప్రోత్సహించండి.

చేసి నేర్చుకొందాం



1. నేనెవరు? నా పేరు గీసి వ్రాయండి.

(కాకరకాయ, మిరపకాయ, నిమ్మకాయ, అరటిపండు)

నేను ఆకు పచ్చగా, కారమైన రుచిని కలిగి ఉంటాను.

_____

నేను పసుపుగా తీపి రుచిని కలిగి ఉంటాను.

_____

నేను చిన్నగా, పసుపు పచ్చగా పుల్లగా ఉంటాను.

_____

నేను ఆకుపచ్చగా, గరుకు చర్మంతో చేదు రుచితో ఉంటాను.

_____

2. వస్తువులను తాకి వ్రాయండి.



(మెత్తనిది, గట్టిది, చల్లనిది, తడియైనది, పొడి బారినది, నునుపైనది)



వెన్న మృదువైనది.



ఈ ఆకు _____.



రాయి _____.



ప్రత్తి _____.



మంచు గడ్డ _____.



తడి బట్ట _____.

వస్తువుల స్వభావమును తాకి తెలుసుకొనుటకు చర్మం మనకు సహాయపడుతుంది.

పిల్లలతో వారి చుట్టూ ఉన్న వివిధ వస్తువులను తాకి వాటి అనుభూతిని పొందమని చెప్పండి. పైన ఇవ్వబడిన పదాలతో పాటు వేడి, బరువైన, తేలికైన, జతగా ఉండే మరియు గరుకుగా ఉండే పదాలను పరిచయము చేయండి.

కృత్య సమయం



మీ పాదాలను ముద్ర వేయండి

1. చర్యలను చేసి విన్న శబ్దాలను బట్టి "బిగ్గరగా" లేదా "మెల్లగా" అని వ్రాయండి

ఫ్యాన్ బొత్తాను వేయండి



మృదువైన _____

గంట మ్రోగించండి



_____



_____

కుర్చీని కదిలించండి



_____



తలుపు తెరవండి

_____

ఉదయం పూట మీరు ఏ శబ్దాలు వింటారు?



నల్లబల్లపై వ్రాయండి



_____

చప్పట్లు కొట్టండి



_____

మన చెవులు బిగ్గరగా మరియు మెల్లగా ఉండే శబ్దాలను వినడానికి మనకు సహాయపడతాయి.

2. మీ స్నేహితులతో ఆడుకోండి.

- ఒక స్నేహితుడి కళ్ళకు గంతలు కట్టండి.
- మిగిలిన స్నేహితులను ఒక్కొక్కరిగా జంతువుల వలే శబ్దములు చేయమనండి.
- గంతలు కటుకొన్న స్నేహితుడు శబ్దమునకు సంబంధించిన జంతువు పేరును, అది ఏ దిశ నుండి వస్తున్నదో తెలుపుతాడు.
- ఇదే విధంగా ఆటను కొనసాగించండి.



పై కార్యకలాపాలు చేయడానికి పిల్లలకు మార్గనిర్దేశం చేయండి.

చేసి నేర్చుకొందాం



1. 🟢 రంగును సువాసనకు గుర్తించండి.
   🔴 రంగును దుర్వాసనకు గుర్తించండి.







మన ముక్కు సువాసన మరియు దుర్వాసనను పసిగట్టడానికి మనకు సహాయపడుతుంది.

2. క్రింద ఇవ్వబడిన పదాలను ఉపయోగించి పట్టికను పూర్తి చేయండి.

రంగు – పసుపు, పచ్చ, తెలుపు, గులాబి, ఎరుపు
ఆకృతి – మృదువుగా, గట్టిగా, మెత్తగా, గరుకుగా
వాసన – సువాసన, దుర్వాసన
శబ్దము – బిగ్గరగా, మెల్లగా
రుచి – పులుపు, తీపి, ఉప్పు, వగరు

వస్తువులు	రంగు	స్వభావం	వాసన	శబ్దము	రుచి
నిమ్మకాయ	పసుపు	మృదువైన	ఆహ్లాదకరమైన	x	పులుపు
చక్కెర					
చిలుక					
ఉప్పు					
గంట					
ప్రత్తి					
గులాబి					
అరటి పువ్వు					

ఇంట్లో భద్రత

పరిశీలించి చర్చిద్దాం

ఇంట్లో నేను ఏ భద్రతా పద్ధతులను పాటించాలి?

కవిన్ మరియు కని ఇంట్లో వారి తల్లితో ఉన్నారు.



ఇంట్లో పాటించాల్సిన భద్రత నియమాల గురించి చర్చించండి.

పాఠశాల వద్ద భద్రత

పరిశీలించి చర్చిద్దాం

పాఠశాలలో నేను మరియు ఇతరులు ఎలా సురక్షితంగా ఉండాలి?



"నేను నియమాలను అనుసరిస్తాను _____."

పాఠశాలలో నియమాలు మరియు భద్రతా ప్రమాణములను ఎందుకు పాటించాలో చర్చించండి.

చేసి నేర్చుకొందాం

1. సురక్షితమైన పనుల కోసం ఆకుపచ్చ రంగును, అసురక్షితమైన పనుల కోసం ఎరుపు రంగును ఉపయోగించి చుక్కలను కలపండి.



2. మీరు ఈ పరిస్థితులలో ఉంటే ఏమి చేస్తారు? (✓) చేయండి.



- ప్రశాంతంగా ఉంటాను. ☐
- దయచేసి ఆపండి అని చెబుతాను. ☐
- దూరంగా వెళ్తాను. ☐
- నేను కూడా గిల్లుతాను. ☐
- ఉపాధ్యాయుని వద్ద చెబుతాను. ☐
- సహాయం కోరుతాను. ☐

ఇలాంటి అసురక్షిత పరిస్థితులు ఇచ్చి పిల్లలు ఎలా స్పందిస్తారో చర్చించండి.
ఇతర పిల్లలు జోక్యము చేసుకొని, ఆ అసురక్షిత చర్యను ఆపగలరని సూచించండి.

నీటి వనరులతో భద్రత

పరిశీలించి చర్చిద్దాం

పండుగకు వెళ్లే దారిలో....



జలాశయాల సమీపంలో సురక్షిత ప్రవర్తనలను, ప్రాముఖ్యతను తెలియపరచండి.

చేసి నేర్చుకొందాం

1. ఎంచుకొని వ్రాయండి.

- విద్యుత్ స్తంభం చుట్టూ నీరు ఉంది. జాగ్రత్త!
- పెద్దల సమక్షంలో ఈత కొట్టండి.



- జారే మెట్లు – జాగ్రత్తగా నడవండి!
- నీరు లోతుగా ఉండవచ్చు. అందులో అడుగు పెట్టవద్దు.







2. ఆలోచించి రూపొందిద్దాం – బాణసంచా భద్రతపై ఒక ప్రకటనను రూపొందించండి.



సమాజంలో భద్రత

పరిశీలించి చర్చిద్దాం

పండుగకు వెళ్లే దారిలో...







మీరు తప్పిపోతే ఏమి చేస్తారు?



భయపడవద్దు. మీకు సహాయం చేసేవారు ఉన్నారు. ఆ సహాయాన్ని పొందండి.



పోలీసును చేరుకోవడానికి ప్రజల సహాయం అడగండి.



మీ తల్లిదండ్రుల చరవాణికి సంఖ్యను అతనికి / ఆమెకు చెప్పండి.

లేదా



మీ చుట్టుపక్కల ఉన్న పెద్దవారిని **1098** లేదా **14417** చరవాణిని కలపమని అడగండి.

పిల్లలతో పరిస్థితిని గురించి చర్చించి చేయవలసిన పనులకు అభినయించమని వారిని అడగండి.

చేసి నేర్చుకొందాం

విద్యార్థుల వద్ద వేర్వేరు చర్యలను పేర్కొని అవి భద్రతా సహితమైన లేదా భద్రతారహితమైనవా అని ఆలోచించి వాటిని తగిన విధంగా దూకనివ్వండి.



చేసి నేర్చుకొందాం

పాఠశాల సమయం ముగిసిన తరువాత నిన్ను తీసుకెళ్లడానికి ఎవరూ రాలేదు. చిక్కు దారిని ఉపయోగించి సహాయం కోసం ఎవరిని అడగాలో కనుక్కోండి.





నేర్చినది సరిచూద్దామా!

1 వ్యత్యాసమైనది గుర్తించండి.






2. మనము ఉపయోగించే ఇంద్రియాలను చర్యలతో జతపరచండి.





వాసన

వినికిడి

స్పర్శ

3. మీకు హాని కలిగించు వస్తువులను గుర్తించండి.










4. మీన తప్పిపోయింది అమె ఏమి చేయాలి?

- ◯ ఒక పోలీసు అధికారికి చెప్పాలి.
- ◯ ఆమె తల్లిదండ్రులను వెతికి కనుగొనాలి.
- ◯ **1098 / 14417** సంప్రదించాలి.
- ◯ అపరిచితులతో వెళ్లాలి.



నేను నేర్చినవి

- నేను నా ఇంద్రియాల సహాయంతో చుట్టూ ఉన్న వస్తువులను కనుగొంటాను.
- నేను ఇంట్లో, పాఠశాలలో, సమాజంలో సురక్షితంగా ఉండగలను.

నేను చేయగలను

1. ప్రతి చిత్రాన్ని చూడండి. సురక్షితమైన చర్యలకు ఆకుపచ్చ రంగు, అసురక్షితమైన చర్యలకు ఎరుపు రంగు వేయండి.







2. సురక్షితమైన చర్యను ఎంచుకొని వ్రాయండి.

అ) నేను చెరువు లేదా నదికి దగ్గరగా ఉన్నప్పుడు _____.

(నీటిలో ఆడుతాను / నీటికి దూరంగా ఉంటాను)

ఆ) నేను తరగతి గదిలో _____.

(మేజాపై ఎక్కి ఆడుకుంటాను / మేజాను వ్రాయడానికి ఉపయోగిస్తాను)

3. క్రింది చర్యలకు ఏ ఇంద్రియాన్ని ఉపయోగిస్తావు?

(వాసన, వినుట, రుచి, స్పర్శ)






_____ _____ _____

4. చిహ్నాలను సరైన చర్యకు గుర్తించండి.











5. మౌఖిక మూల్యాంకనము

అ) మీ కుటుంబంలో రోజువారి కార్యకలాపాలను చర్చించండి.

ఆ) నీరు నిలిచి ఉంటే సురక్షితంగా ఉండడానికి మీరు ఏమి చేస్తారు?

6. కార్యాచరణ

ఇంటి నుండి రెండు ఆహార పదార్థాలు తీసుకురండి.

అ) వాటికి పేరు పెట్టండి

ఆ) వాటిని వివరించండి



2 మా చుట్టూ
ప్రకృతి అద్భుతాలు

వెలుగు మరియు నీడలు



పరిశీలించి చర్చిద్దాం

⭐నీడ అంటే ఏమిటి? అది ఎలా మారుతుంది?

సూర్యకాంతిలో నిలబడండి.

మీరు ఆ నలుపు రంగును గమనించారా?

అది నీ నీడ





కృత్య సమయం

నీడ ఆటను ఆడండి







అరుణ్, సలీం ఎండలో ఆడుకుంటున్నారు.

అరుణ్ చిత్రంలో చూపిన విధంగా చర్యలు చేస్తున్నాడు.

సలీం, అరుణ్ నీడను మాత్రమే చూస్తూ కదలికలను అనుకరిస్తున్నాడు.

ఈ ఆటను మీ స్నేహితులతో ఆడండి.



చేసి నేర్చుకొందాం

1. ఇవ్వబడిన జంతువుల సరైన నీడను వృత్తంతో గుర్తించండి.



2. పరిశీలించి గీయండి.

ఉదయం 10:00 గం॥	మధ్యాహ్నం 1:00 గం॥	సాయంత్రం 3:00 గం॥
జెండా స్తంభం		

పగటిపూట అతి చిన్న నీడను మీరు ఎప్పుడు చూస్తారు? _____

పాఠశాల జెండా స్తంభాన్ని గమనించి దాని నీడను గీయమని విద్యార్థులకు చెప్పండి.





మీకు తెలుసా?

గడియారాలను కనుగొనక ముందు ప్రజలు సౌర గడియారాన్ని ఉపయోగించి, దాని నీడ ఆధారంగా సమయాన్ని లెక్కించేవారు.

పరిశీలించి చర్చిద్దాం

మానవులు మరియు జంతువులు చెట్టు కింద ఉండడానికి ఎందుకు ఇష్టపడతారు?



చెట్టు మనకు నీడను ఇస్తుంది.

చేసి నేర్చుకొందాం

1. చిత్రాన్ని చూసి అందులోనే చర్యలను వ్రాయండి.

మాట్లాడడం, ఆడుకోవడం, అమ్మడం, నిద్రించడం.

ప్రజలు	చర్యలు
పిల్లలు	
వృద్ధులు	
మహిళలు	
వ్యాపారి	

2. చిత్రంలో ఉన్న జంతువుల పేర్లు వ్రాయండి.

_____ _____ _____ _____

_____ _____ _____

3. పోల్చి పంచుకోండి



ఎండలో నిలబడండి.

కొద్దిసేపటి తర్వాత చెట్టు కింద నిలబడండి.

నీవు ఎలాంటి అనుభూతి చెందావు?

గాలి

పరిశీలించి చర్చిద్దాం

ధ్వని నీకు ఎలా చేరుతుంది?

1. మీ స్నేహితుడిని తరగతి గదిలో ఒక మూల నుండి చప్పట్లు కొట్టమని చెప్పండి. మీకు చప్పట్ల శబ్దం వినిపిస్తుందా?



గాలి వస్తువులను చలింప చేస్తుంది.

గాలి ధ్వనిని తరలిస్తుంది.

గాలి వాసనను వ్యాపింప చేస్తుంది.

మన చుట్టూ గాలి లేకపోతే ఏమవుతుంది?



2. ధ్వనిని వినండి.

- రెండు వేరు వేరు పొడవులు గల స్ట్రాలను తీసుకోండి. (పొడవు మరియు పొట్టి).
- ఒక స్ట్రాను పట్టుకొని దాని ద్వారా గాలిని ఊది శబ్దం చేయండి.
- ప్రతి స్ట్రా నుండి వెలువడే శబ్దాన్ని విని గమనించండి.
- ఇప్పుడు మరో స్ట్రా ద్వారా గాలిని ఊదండి.



స్ట్రా	ఎక్కువ శబ్దం (✓/×)	మృదువైన శబ్దం (✓/×)
పొడవు		
పొట్టి		

చేసి నేర్చుకొందాం

1. శబ్దం చేసే వాటిని వృత్తం చుట్టండి.


హార్న్


వర్షం


ఉన్నిదారం


ఉరుములు


చలించే వాహనం


గడ్డి


కాకి


కుక్క


వస్త్రం

నీకు నచ్చిన శబ్దం ఏది? _____

2. కాగితంతో సరదా.


1 2 3



4 5


ఊదు

3. వాసనలు మనకు ఎలా చేరుతాయి?

సువాసన భరితమైన మూడు వస్తువులను గీయండి.





గాలి రకాలు

పరిశీలించి చర్చిద్దాం

కదులుతున్న గాలి ఎంత బలంగా ఉంటుంది?

చిరుగాలి



బలమైన గాలి



సుడిగాలి



తుఫాను



చలించే గాలి సౌమ్యంగా లేదా బలంగా ఉండవచ్చు.

ఆలోచించి వ్రాయండి.

(బలమైన గాలి, సుడిగాలి, చిరుగాలి, తుఫాను)









నీరు

పరిశీలించి చర్చిద్దాం

మన ఇంటిలో నిత్యవసరాలకు వాడే నీరు ఎక్కడ నుండి వస్తుంది?



నీరు మన ఇంటిని చేరడానికి ముందు చాలా దూరం ప్రయాణిస్తుంది.

పిల్లలకు నీటి వనరులను వివరించండి.

చేసి నేర్చుకొందాం

1. మనం ఉపయోగించే నీరు ఎక్కడి నుండి వస్తుంది? వ్రాయండి.



నది

వర్షం

సరస్సు

ఆనకట్ట

భూగర్భ జలం

సామాజిక నీటి తొట్టె

బావి

బోరు బావి
చేతిపంపు

ట్యాంకు

ట్యాంకరు

కొళాయి

2. ఇంటికి నీరు ఎలా వస్తుంది? (✓) చేయండి.









3. మనం సురక్షితమైన త్రాగునీటిని ఎలా పొందగలము?



మీ కుటుంబంలో ఈ పద్ధతిని పాటించండి.

మరిగించి చల్లార్చిన నీరు మనల్ని వ్యాధులు రాకుండా కాపాడుతుంది.

పరిశీలించి చర్చిద్దాం

1. సీసాలో ఎన్ని గ్లాసులు నీరు పడుతుంది? ఊహించండి

- ఒక గ్లాసు నీటితో నింపండి.
- దానిని సీసాలో పోయండి.
- నీటి స్థాయిని గుర్తించండి.
- సీసా నిండే వరకు ఇలాగే చేయండి.
- సీసాలో నింపిన గ్లాసుల సంఖ్యను లెక్కించండి.
- మీ సమాధానం వ్రాయండి.



ఊహించినది	లెక్కించినది

2. కార్యాచరణ : నీటి వినియోగం

నేను ఒక రోజులో ఎంత నీటిని ఉపయోగిస్తాను?

ఎంత  నీరు అవసరమగును?

స్నానం : ____

పళ్ళు తోముటకు : ____

కాలకృత్యాలకు : ____

చేతులు కడుగుటకు : ____

ఎంత  నీరు అవసరం:

త్రాగుటకు : ____

సెలవు రోజున దీనిని నమోదు చేయమని పిల్లలను ప్రోత్సహించండి.

3. నీటిలో సంగీతం



- బల్లమీద రెండు గ్లాసులను ఉంచండి.
- చిత్రములో చూపిన విధంగా వాటిని నీటితో నింపండి.
- పెన్సిల్‌తో గాజు గ్లాసులను మెల్లగా తట్టండి.
- శబ్దాలను గమనించండి.
- శబ్దాలలో తేడా మీకు వినిపిస్తుందా?

గ్లాసు	బిగ్గరగా శబ్దం (✓/×)	మృదువైన శబ్దం (✓/×)
కొద్దిగా నీరు		
చాలా నీరు		



మీకు తెలుసా?

నీటి గిన్నె అనేది నీటితో నింపిన గిన్నెలను ఉపయోగించి సంగీతాన్ని సృష్టించే ఒక సంగీత వాయిద్యం.



4. నీటిని పీల్చుకొను వస్తువులు ఏవి?



ప్రతి వస్తువుపైన కొద్ది నీటిని పోయండి.
పరిశీలించి వ్రాయండి.



వరుస సంఖ్య	పీల్చుకొనును	పీల్చుకొనదు
1.		
2.		
3.		
4.		
మొత్తం		

- పైవన్నీ పరిశీలించదగిన అభ్యాసాలు మాత్రమే
- పరిశోధనలను చేసి చూపి విద్యార్థులను పరిశీలింప చేయండి.

5. కాగితపు చేపను చేద్దాం.



మట్టి

పరిశీలించి చర్చిద్దాం

మట్టితో చేయబడు వస్తువులు ఏవి?


ఇటుకలు


పెంకులు


కుండలు


బొమ్మలు

మనం మట్టిని ఉపయోగించి ఇటుకలు పెంకులు, కుండలు, బొమ్మలు మొదలగు వస్తువులను తయారు చేయుచున్నాము.

అంతేగాక మట్టి వర్షపు నీటిని నిలువ చేసుకొనును.





చేసి నేర్చుకొందాం

గోడను పూర్తి చేసి రంగు వేయుము.




ఇటుకలు పేర్చబడిన విధానాన్ని గమనించారా?



పరిశీలించి చర్చిద్దాం

చిత్రంలో మనకి ఏమి కనిపిస్తుంది?



పై చిత్రంలో గాలి, నీరు మరియు మట్టిని కాలుష్యపరిచే వస్తువులను వృత్తము గీయండి.

గాలి, నీరు, మట్టి మొదలగు వాటిని ఎలా పరిశుభ్రంగా ఉంచుకొంటారు?

చెత్తను కాల్చకూడదు. గాలిని స్వచ్ఛంగా ఉంచుకొందాం.	వ్యర్థాలను నీటి వనరులలో వేయకూడదు. నీటిని పరిశుభ్రంగా ఉంచుకొందాం.	చెత్తబుట్టను ఉపయోగిద్దాం. నేలను పరిశుభ్రంగా ఉంచుకొందాం.





అభ్యసన ప్రయాణం

1. సరియైన నీడను వృత్తము గీయండి.







2. చిత్రాన్ని చూసి గాలి రకమును వ్రాయండి.

(బలమైన గాలి, చిరుగాలి)




---

3. మేరీ చెబుతున్నది: వర్షము → కొళాయి → నది → సామాజిక నీటి తొట్టి
వీటిని సరియైన క్రమంలో వ్రాయండి.

---

4. మీ ఇంటికి సమీపాన గల ఒక నీటి వనరును గీయండి.

(నీటి తొట్టి / కొళాయి / బావి / నీటి లారీ / బోరుబావి / చేతిపంపు)



నేను నేర్చినవి

- వెలుగు వలన నీడ ఏర్పడుతుందని తెలుసుకొన్నాను.
- నేను వేర్వేరు సమయాల్లో నీడలలో వచ్చే మార్పును నమోదు చేయగలను.
- నేను వివిధ రకాల గాలులకు గల పేర్లను చెప్పగలను.
- మన ఇండ్లకు నీటి సరఫరా అయ్యే వివిధ వనరులను నేను చెప్పగలను.
- నేను గాలి, నీరు మరియు నేలను శుభ్రంగా ఉంచే పద్ధతులను పాటిస్తాను.

మన చుట్టూ గల జంతువులు

పరిశీలించి చర్చిద్దాం

జంతువులను కనుగొని రంగు వేసి వాటి పేర్లను చెప్పండి. అవి జీవించు పరిసరాలేవి?



మన చుట్టూ పలు రకాలైన జంతువులు ఉన్నవి.

జంతువులు ఒకదానితో మరొకటి ఎలా విభిన్నమైనవిగా ఉన్నాయి?



పరిశీలించి చర్చిద్దాం

కొలనులోను మరియు కొలను చుట్టూ ఏ జంతువులను మీరు చూడగలుగుతున్నారు?



చెరువులో కనిపించే జంతువుల గురించి చర్చించమని పిల్లలను ప్రోత్సహించండి.

జలచరాలు – చేప

సముద్రం,నదులు మరియు చెరువులలో అనేక రకాల చేపలు కనిపిస్తాయి. పక్క రెక్కలు మరియు తోక రెక్కలు చేపలు ఈదడానికి సహాయపడతాయి. చేప ఈదుతున్నప్పుడు దిశ మార్చుకోవడానికి తోక సహాయపడుతుంది.

చేసి నేర్చుకొందాం

1. చేప బొమ్మ గీసి, దాని భాగాలను గుర్తించండి.





2. ఒకే విధమైన చేపలను జత చేద్దాం.



నీటిలోనూ, నేలపైన జీవించు జీవరాశులు ఉభయచరాలు

బాతు మరియు కప్ప నీటిలోనూ, నేలపైన రెండింటిలోనూ జీవిస్తున్నాయి.

కప్ప



అంగుల్యాంతరము
(వ్రేళ్ళ మధ్య పొర)



బాతు

- ఇవి నీటిలో ఈదుటకు వీలుగా వాటి కాళ్ళ వ్రేళ్ళ మధ్య చర్మం ఉంటుంది.
- కప్పలు నేల మీద దుముకుతూ, దాటుతూ వెళ్ళుతాయి.

3. కాగితాన్ని ఉపయోగించి కప్పను తయారు చేద్దాం.



చిన్న జీవరాశులు

పరిశీలించి చర్చిద్దాం

మీ చుట్టూ కనిపించే చిన్న జీవరాశులు ఏవి?

బాలు కుటుంబం వారు చిన్న జీవరాశులను చూస్తున్నారు.



మన చుట్టూ తేనెటీగలు, సీతాకోకచిలుకలు సాలెపురుగులు, చీమలు, ఆరుద్ర పురుగులు మిడతలు, తేనెటీగలు ఈగలు మరియు భ్రమరం మొదలైన పలు రకాలైన చిన్న జీవరాశులు కనిపిస్తున్నాయి.

మీ ప్రాంతంలో కనిపించే జీవరాశులు ఎలా కదులుతాయో మరియు అవి ఎలా ప్రవర్తిస్తాయో విద్యార్థులు చర్చించడానికి ప్రేరేపించండి.

చిన్న జీవరాశుల కదలికలు

కాళ్ళులేనివి – ప్రాకుతూ వెళ్ళేవి

వానపాము 



నత్త

కాళ్ళు ఉండేవి – నడవగలిగేవి



తేలు

జెర్రి 

రెక్కలు, కాళ్ళు ఉన్నవి – నడవగలిగేవి మరియు ఎగరగలిగేవి.



ఈగ



ఆరుద్ర పురుగు



బొద్దింక



మిడత

పట్టికను పూర్తి చేద్దాం.

ప్రాకుతూ వెళ్ళునవి	నడవగలిగేవి	ఎగిరి మరియు నడిచి వెళ్ళునవి
_____	_____	_____
_____	_____	_____

రంగురంగుల చిన్న జీవరాశులు.



మిడత



తూనీగ



సీతాకోకచిలుక

చేసి నేర్చుకొందాం

1. రంగులు వేద్దాం:









నత్త తన రక్షణ కవచమును తన వీపు మీద మోసుకు వెళుతుంది.



2. జీవరాశుల పేర్లు రాద్దాం.

















పక్షులు

పరిశీలించి చర్చిద్దాం

మీ పరిసర ప్రాంతంలో కనిపించు పక్షులు ఏవి?




గుడ్లగూబ


గిజిగాడు


గోరువంక


పావురం


తేనె పిట్ట


కాకి


కోడిపెట్ట


దర్జీపిట్ట


నెమలి


కోడిపుంజు


పిచ్చుక


చిలుక


వడ్రంగి పిట్ట

మీ పరిసర ప్రాంతంలో కనిపించు పక్షుల గురించి చర్చించమని ప్రోత్సహించండి.

పావురం యొక్క భాగాలు



చేసి నేర్చుకొందాం

1. మీరు గమనించిన పక్షులను వాటి పరిమాణం ఆధారంగా వర్గీకరించండి.

చిన్నవి	మధ్యరకం	పెద్దవి

2. నేనెవరు?

(గుడ్లగూబ, చిలుక, కాకి, కోడిపుంజు, వడ్రంగి పిట్ట.)

1. నేను నల్లగా ఉంటాను. కాకా అని అరుస్తాను. _____
2. నేను ఆకుపచ్చ రంగులో ఉంటాను. నా ముక్కు ఎర్రగా ఉంటుంది. _____
3. నేను చెట్టును నా ముక్కుతో పొడిచి తొర్ర వేస్తాను. _____
4. నేను రాత్రిపూట మేలుకొని ఉంటాను. _____
5. నేను వేకువ జామున కూసి మిమ్మల్ని నిద్ర లేపుతాను. _____

3. చిలుకకు రంగులు దిద్ది భాగాలను వ్రాయండి.



4. మీ బొటన వ్రేలు ముద్రతో ఆకారాలను పూర్తి చేయండి.



పెంపుడు జంతువులు

పరిశీలించి చర్చిద్దాం

ఆవు, ఎద్దు, మేక, కుక్క, పిల్లి, కోడి మరియు బాతు వంటి జంతువులు మనతోపాటు ఇండ్లలోను, ఫారంలోను నివసిస్తాయి. మనం వాటిని సంరక్షిస్తున్నాం. అవి మనకు అనేక రకాలుగా సహాయపడతాయి. వీటిని మనం పెంపుడు జంతువులని పిలుస్తాం.

ఆవు



గడ్డిమేస్తుంది



దూడను ఈనుతుంది



దూడకు పాలిస్తుంది



మనకు పాలు ఇస్తుంది



మనతో స్నేహంగా ఉంటుంది



ఎద్దులు పొలము దున్నుటకు ఉపయోగపడుతాయి.

ఆవు యొక్క శరీర భాగాలు





చేసి నేర్చుకొందాం

1. భాగాలను గుర్తించండి.



గిట్ట　　చెవి

తోక　　కొమ్ము

2. ఆకులను ఉపయోగించి తయారు చేద్దాం.



3. పశువుల పండుగ రోజున ఎద్దును అలంకరిద్దాం.







కొండచిలువ

అడవి జంతువులు

అడవిలో కొన్ని జంతువులు నివసిస్తాయి. వాటిని అడవి జంతువులు అని అంటున్నాం. బాలు కుటుంబ సభ్యులు మధుమలై పులుల శరణాలయానికి వెళ్ళారు. వారు అక్కడ చిత్రాలలో ఉన్న జంతువులను చూశారు.



పులి



కోతి



చిరుత



కొమ్ముకాకి



గ్రద్ద





జింక



ఏనుగు



మొసలి



ఎలుగుబంటు



నక్క

అడవి జంతువుల గురించి చర్చించండి.

చేసి నేర్చుకొందాం

1. జంతువుల చర్మ నమూనాలను గీసి వాటి పేర్లు వ్రాయండి.









_____

_____

_____

2. పది జంతువుల పేర్లు కనుగొనండి.

కొం	డ	చి	లు	వ	క	చ	చి	ఏ	పు
ర	మ	య	ళ	శ	ష	య	సె	ను	సీ
గా	య	శ్రీ	టి	పా	యి	లా	వు	గు	ర
మ	య్యా	కీ	బం	రి	సా	కీ	తి	క	మ
లి	గ	జ	గు	డ	ద	కో	బ	క్క	న
స	క	చ	లు	ట	త	ప	మ	స	జ
మొ	స	లి	ఎ	త	చి	రు	త	పు	లి
టి	ఎ	వ	లు	దు	క	పు	చీ	జిం	క
నీ	ఓ	ఆ	చె	ప్పి	భూ	షి	లి	చా	ప



అభ్యసన ప్రయాణం

1. పక్షి భాగాలను గుర్తించండి.



ముక్కు, రెక్క, తోక, పదునైన గోళ్ళు

2. మేక మరియు చేప యొక్క రెండు భాగాలను గుర్తించండి.





రెక్క, కొమ్ములు, గిట్టలు, పొలుసులు

3. చిత్రాన్ని చూసి చెప్పండి.



1. ఈ చిన్నజీవి పేరు చెప్పండి.
2. ఇది ఎలా కదులుతుంది?



నేను నేర్చినవి

- అనేక రకాలైన జంతువులు ఉన్నాయని నేను తెలుసుకొన్నాను.
- నేను కొన్ని జంతువుల భాగాలను గుర్తించగలను.
- వివిధ రకాలైన జంతువులు ఎక్కడ నివసిస్తాయో మరియు అవి ఎలా కదులుతాయో నేను తెలుసుకొన్నాను.

నేను చేయగలను

1. ప్రాకుతూ నడవని జంతువులకు వృత్తం గీయండి.



నత్త



మిడత



వానపాము

2. నీటిలోనూ నేలపైన వెళ్ళడానికి బాతుకు సహాయపడే అవయవానికి వృత్తం గీసి దాని పేరు వ్రాయండి.



_____

3. చిత్రాన్ని చూసి నీడను పూర్తి చేయండి.



4. చిత్రాలను 1 నుండి 4 వరకు వరుస క్రమంలో అమర్చి సంఖ్యలు వేయండి.









5. గాలి మరియు నీటిని కలుషితం చేసే పనులకు ● రంగు వేయండి.







6. మౌఖిక ప్రశ్నలు

అ) మీ తరగతి విద్యార్థులతో కలిసి ఉద్యానవనానికి వెళ్ళినప్పుడు ఉద్యానవనం పరిశుభ్రంగా ఉండడానికి మీరు పాటించవలసిన ఒక పద్ధతి చెప్పండి.

ఆ) పెంపుడు జంతువులకి మరియు క్రూర జంతువులకు మధ్య గల తేడా ఏమి?

7. ప్రణాళిక

అ) మీ ఇంట్లో కనిపించే మూడు అతి చిన్న జీవరాసుల పేర్లను గమనించి వ్రాయండి. వాటి కదలికలను సరిపోయే గడిలో (✓) గుర్తించండి.

జంతువు	నడిచేవి	ప్రాకేవి	ఎగిరేవి	గెంతేవి

ఆ) మీ ఇంట్లో మట్టితో చేసిన ఏదైనా ఒక వస్తువును గుర్తించి దానిని పక్కన ఉన్న ఖాళీలో గీయండి. ఆ వస్తువు పేరును మరియు దాని ఉపయోగాన్ని మీ ఉపాధ్యాయుడికి చెప్పండి.

సమర్థవంతంగా పనిచేయండి. స్పష్టంగా ఆలోచించండి!

పిల్లలలో ఏకాగ్రత మరియు సమన్వయాన్ని మెరుగుపరచడానికి వారికి వారానికి ఒకసారి ఐదు నిమిషాలు సాధన ఇవ్వాలి.

1.



నిలిచిన స్థలం నుండి రెండు అడుగులు వేయండి.



మీ ఎడమ చేతిని పక్కకు చాచి కుడి చేతిని పైకి ఎత్తి ఎడమ వైపుకు రెండు అడుగులు వేయండి.



నిలిచిన స్థలంలో రెండు అడుగులు వేయండి.



మీ కుడి చేతిని పక్కకు చాచి ఎడమ చేతిని పైకి ఎత్తి కుడి వైపుకు రెండు అడుగులు వేయండి.

2.



మీ చేతులను చాచి మీ శరీరాన్ని కుడి వైపుకు తిప్పండి.



మీ చేతులను చాచి మీ శరీరాన్ని ఎడమవైపుకు తిప్పండి.



మీ కుడి చేతిని తల పైకి ఎత్తి ఎడమవైపుకు వంగండి. మీ ఎడమ చేతిని మీ పొట్టపై ఉంచండి.



ఎడమ చేతిని తలకు పైకెత్తి కుడివైపుకు వాలి కుడిచేతిని పొట్టపై ఉంచవలెను.

3.



రెండు చేతులు చూపుడు వ్రేళ్ళతో చతురస్రములను గీయండి.



రెండు చేతుల చూపుడు వ్రేళ్ళతో వృత్తములను గీయండి.



రెండు చేతుల చూపుడు వ్రేళ్ళతో లంబముగా ఎనిమిదిని గీయండి.

4.



మీ చేతి వ్రేళ్ళను మడిచి చేతులను కుడి నుండి ఎడమకు మూడుసార్లు ఎడమ నుండి కుడికి మూడుసార్లు చుట్టుము.

అమరికలను పూర్తి చేద్దాం









































అభ్యసన ప్రయాణం

- జంతువులలోని వైవిధ్యాన్ని గుర్తించి, వాటిని వివిధ రకాలుగా వర్గీకరించండి.
- వెలుగు,గాలి, నీరు మరియు నేల జీవనానికి ఎలా ఆధారమవుతాయో గ్రహించి వాటిని పరిరక్షించే మార్గాలను అవలంభించడం.
- ఇంట్లో, పాఠశాలలో మరియు సమాజంలో భద్రత నియమాలను అర్థం చేసుకొని పాటించండి.
- పంచేంద్రియాలను ఉపయోగించి వస్తువులను వర్గీకరించడం.
- తోటి వారితో కలిసి పనిచేయడం వివిధ పరిస్థితులలో తమ భావాలను వ్యక్తపరచడం.
- దైనందిన జీవితంలో కుటుంబ పనులలో పాలుపంచుకోవడం మరియు వృద్ధులకు సహాయం చేయడం.



Standard 2 - Mathematics - Term - I
Telugu Medium

Textbook Development Team

Coordinator

Dr. T. Jayagandhi
Senior Lecturer,
SCERT, Chennai-6.

Reviewer

P. Radhakrishnan, B.T. Asst., (Maths)
GHSS Arungulam, Tiruvalangadu Block,
Tiruvallur District.

List of Translators

T. Hemavathi, Head Mistress
PUPS, Edigapettai, Pallipat Block,
Tiruvallur District

M. Sukanya, B.T. Asst.,
GHS KOTTAMEDU, poonamallee block,
Tiruvallur District

R. Jayasankar, SGT,
PUPS, Kodivalasa, Pallipat Block,
Tiruvallur District.

M.V. Revathi, SGT
PUPS, V.G.R. Kandigai, Pallipat block,
Tiruvallur District.

Digital Content Team

B. Magdalene Premalatha,
Digital Content Co-ordinator,
B.T. Asst., SCERT, Chennai.

T. Sivamalar Mannan, SGT,
PUPS, Kokkarakalvalasu,
Thoppampatti Block, Dindigul.

S. Gopalakrishnan,
B.T. Asst., GBHSS, Kunnam,
Perambalur.

Art and Design Team

M. Amalraj,
Layout Co-ordinator
B.T. Asst., SCERT, Chennai.

THY, Designer

A. Jayaseelan, Designer

Illustration

R. Rajesh

Wrapper Design

Kathir Arumugam

Standard 2 - Environmental Science - Term - I
Telugu Medium

Textbook Development Team

Coordinator

Dr. T. Jayagandhi
Senior Lecturer,
SCERT, Chennai-6.

Reviewer

K. Dora Babu, B.T. Asst., (Science)
SKPD BHSS Sowcarpet,
chennai.

List of Translators

T. Hemavathi, Head Mistress
PUPS, Edigapettai, Pallipat Block,
Tiruvallur District

M. Sukanya, B.T. Asst.,
GHS KOTTAMEDU, poonamallee block,
Tiruvallur District

A. Yuvaraj, SGT
PUPS, Sanakuppam, Pallipat Block
Tiruvallur District.

Y. Jyothi, SGT
PUPS, C.N. Kandigai, Pallipat Block
Tiruvallur District.

Digital Content Team

B. Magdalene Premalatha,
Digital Content Co-ordinator,
B.T. Asst., SCERT, Chennai.

T. Sivamalar Mannan, SGT,
PUPS, Kokkarakalvalasu,
Thoppampatti Block, Dindigul.

S. Gopalakrishnan,
B.T. Asst., GBHSS, Kunnam,
Perambalur.

Art and Design Team

M. Amalraj,
Layout Co-ordinator
B.T. Asst., SCERT, Chennai.

S. Praveen, Designer

A. Jayaseelan, Designer

Illustration

B. Pramoth

Wrapper Design

Kathir Arumugam

This book has been printed on 80 G.S.M.
Elegant Maplitho paper.
Printed by offset at: